# ఎలా చదువుకునేది నాన్నా?

కొడుకు ప్రోగ్రెస్ కార్డు ... సస్తూనే అగ్గిమీద గుగ్గిలం అయి... యాడు అనంతరావ్.

**600కి 250 మార్కులు.** జస్ట్ పాస్. క్లా...లో ఉండేది **35మంది అయితే మురళిది** 32వ ర్యాంక్

**"ఏమిటిది?"** నిప్పులు చెరిగే కళ్ళతో **చూశారు కొడుకు వేపు.** ఆ ప్రోగ్రెస్ కార్డు **పైన సంతకం** పెట్టడానికతనికి ఆగ్రహ **మొస్తోంది.**

**ఆ గదిలోనే-** ఒక మూలన నిలబడి-...గుతున్నది **గమనిస్తున్న జానకి** భయంతో వణికిపో...ంది. ఆయ **నది ప్రతమకోపం.** ఆ కోపంలో ఎదుటి వా...రనేది **కూడా చూడరు.** ఏం చేస్తారో ఆయన... తెలి **యదు. అర్ధాంగి** అనైనా గమనించకుం... చేతి **లోని వస్తువు** విసిరితే ఆవల ఏమనుకు... ఏం **లాభం?**

**"దేముడా!** నువ్వే గట్టెక్కించాలి ...డం **మంచి"** అని మనసులో నిశ్శబ్దంగా దణ్ణం...ట్టు **కుంది.** ఏ మాత్రం శబ్దమయినా భర్తకోపం...క్కడ **మరింత ఎక్కువైపోతుందో** అని హడలిపో....

**మురళి**-తలవొంచుకుని నిలబడ్డాడు ...ండ్రి **ముందు.** తండ్రి వాలకం భయపెడు...ంది. **అయితే కొడతాడేమో** అన్న భయం తప్ప ...వాడి **కింకే చింతా** దిగులూ ఉన్నట్లు లేవు.


"**నీకు** నెలనెలా వందలకొద్దీ ఫీ...లు **స్కూలుకి నమర్పిస్తున్నానా, లేదా?**" గద్దిం...డు **తండ్రి.**

"**అడిగిన** పుస్తకాల్ను, ఎంత ఖరీదయి... తక్ష **ణమే కొంటున్నానా లేదా?"** మళ్లీ గర్జన ...మో **అన్నట్లుండి** పోయాడు మురళి.

"యూనిఫామ్‌లు..బూట్లు..పిక్నిక్‌లు.. ...రేవేవో..దేని **కంటే దానికే**..ఎంతడిగితే అంతా. ఎప్పటిక...డే వెంటనే **కొనిస్తున్నానా** లేదా?"

ఇంకా నోరు విప్పలేదు మురళి. వాళ్లమ...కి వాడిమీద జాలేస్తోంది.

"ట్యూషన్లు పెట్టించాను. హోమ్‌వర్కు చేయించేం దుకు సిట్టర్ నేర్పాటు చేశాను నెలకి రెండువందలన్నా వెనకాడకుండా. నా ఫ్రెండ్ రాజేష్ నేను చేసే దానిలో నగ మేనా చెయ్యడు వాడి కొడుకు కోసం. వాడి కొడుకు కమ లాకర్ నీ క్లాస్‌మేటుకేమో రెండో రాంకు. నీకేమో ముప్ప యిరెండో రాంకు. నా ఫ్రెండు ముందు నాకెంత షేమ్. ఛీ.." కసురుకున్నాడు అనంతరావ్.



"ఎక్కడ అలసిపోతావో తిరిగి అని అన్నీ యింటి దగ్గరే డబ్బుపోతే పోయిందని ఏర్పాటు చేస్తే - ముప్పయ్ రెండో రాంకులో వొస్తావా?" కొడుకుని పట్టు కుని కుదిపేశాడు అనంతరావ్ కోపంతో.

"నిన్ను ఆ దేవుడే రక్షించాలి. మురళి! నాకోసమేనా బాగా చదువుకోరా.." ప్రార్థిస్తున్నట్లే అన్నాడు భారము యిన కంఠంతో.

"ఎలా చదువుకునేది నాన్నా?" అడిగాడు కుర్రాడు. వాడికి అమ్మ మీద కోపమొచ్చినా నాన్నమీద కోపమొ చ్చినా అమ్మ అనే నాన్నా అనే తన నిరసన తెలుపుతాడు. వాడి దృష్టిలో ఆ తెలుగు పిలుపులు తిట్లలాంటివి.

"ఏం? చదువుకు...ందుకు నీకేం లోటొచ్చింది?" ఆశ్చర్యంగా అడిగాడు తండ్రి.

"సాయంత్రం నేను హోం వర్కుకి టీచరు ముందు కూర్చుంటానా...మమ్మీ టీవీలో సీరియల్ పెడుతుంది. నా దృష్టి అటే పోతుంది. ఏదో చేశాననిపించేస్తాను. అప్పుడు స్పయిడరుమాన్-మా పిల్లల సీరియలు చూడాలి కదా? ఆ తరువాతేమో మువ్వు క్రికెట్ పెడ తావు. క్రికెట్ మాచ్‌లు చూడకపోతే నేను టెండూ ల్కర్‌నెలా అవగలను? అప్పటికి నాకు నిద్దరొచ్చే స్తుంది. పొద్దున్న మమ్మీ లేపి తయారుచేసి ట్యూష న్‌కి తరిమేస్తుంది. వచ్చాక అన్నం పెట్టి స్కూలుకి తోలేస్తుంది. నేనెప్పుడు చదువుకునేది నాన్నా? నేనెలా చదువుకునేది నాన్నా?"

నిర్ఘాంతపోయాడు అనంతరావ్. మురళి చెప్పింది నిజమే. వాడు యింట్లో ఉన్నంతసేపూ టీవీ మోగుతూనే ఉంటుంది. 'ఆవు చేలో మేస్తుంటే దూడ గట్టున మేస్తుందా' అన్నట్లు పెద్ద వాళ్ళు టీవీ చూస్తుంటే పిల్లలు చదువు మీద దృష్టి నిలపగలరా?

అంటే మురళి చదువుకోవాలంటే యింట్లో టీవీ ఉండకూడదు. వాడికోసం, వాడి చదువుకోసం వాడి భవిష్యత్తు కోసం తనూ, వాళ్ళమ్మా అంత త్యాగానికి సిద్ధంగా ఉన్నారా?

దీర్ఘాలోచనలో పడిపోయాడు అనంతరావ్.

అతని చేతిలో మురళి ప్రొగ్రెస్ కార్డు వాడి భవిష్యత్తు లాగే రెపరెపలాడుతోంది.

-జి.కవిత (విశాఖపట్నం)

